అహ అల్లరి అల్లరి చూపులతో ఒక గిల్లరి మొదలాయె
ఇహ మెల్లగ మెల్లగ ఎదలోన చిరుగిల్లుడు షురువాయె
అరె చెక్కిలి గిలిగిలి గింతాయె ఈ తిక్క గాలి వలనా
మది ఉక్కిరి బిక్కిరి అయిపోయె ఈ రాతిరి దయవలనా

బుగ్గే నిమురుకుంటే నాకు అరె మొటిమై తగులుతుంటే....
లేలేత నడుములోని మడతా తనముద్దుకై వేచివున్నదే
ఇన్నాళ్ళ నా ఎదురు చూపులన్నీ తన తల్వారు కళ్లలోన చిక్కుకున్నవే
మొత్తం నేలమీద మల్లెలన్నీ తన నవ్వుల్లో కుమ్మరిస్తడె

పేరే పలుకుతుంటే చాలు నా పెదవే తీయగవుతదీ
కనుచూపే తాకుతుంటే నన్నూ అబ్బ నా మనసు పచ్చిగవుతదే...
మెరిసే మెరుపల్లే వాడొస్తే అబ్బ గుండెలోన పిడుగు పడుతున్నదే
ఎదపై ఒక్కసారి హత్తుకుంటే ఇక_నాఊపిరాగి పోతదే....

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy